
# సత్యవాక్కు

# THE WORD OF TRUTH



## క్రైస్తవ మాసపత్రిక

**OCTOBER - 2015**

సంవత్సర చందా రూ. 50/-

# బైబిలు లెక్చరర్‌షిప్
# సత్యవాణి-క్రీస్తుసంఘము

స్థలము: క్రీస్తుసంఘము,
7-9-35 సాంబమూర్తివీధి,సత్యవాణి,కాకినాడ.

తేదీలు: 2015 నవంబరు 3,4,5,6 తేదీలలో
మంగళ,బుధ,గురు,శుక్రవారములు

సమయం: ఉదయం 10:00 గం॥లకు
మధ్యాహ్నం 2:00 గం॥లకు
సాయంత్రం 7:00 గం॥లకు

ప్రంగీకులు: బ్రదర్.జిమ్ కెల్లీ,యు.ఎస్.ఏ
బ్రదర్.రోజర్ రైట్,యు.ఎస్.ఏ
బ్రదర్.లూయిస్ రష్‌మోర్,యు.ఎస్.ఏ
బ్రదర్.రాజా నాయగమ్,కంగయామ్,తమిళ్‌నాడు
మరియు స్వదేశ సువార్తికులు

మీరు సకుటుంబ సపరివారముగా , మీ స్థానిక సంఘముతో కలసి రండి. భోజన వసతులు ఉచితం. మొదటి రోజున 20 రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించవలెను. అందరికి స్వాగతం.

బ్రదర్. జాషువాగూటం
బ్రదర్. రిక్కీగూటం
0884-2363722
98489 98547

# సత్యవాక్కు

**THE WORD OF TRUTH**

P.o. Box -80, KAKINADA, A.P. 533 001

Ph : 0884 - 2363722

Editor :

**Joshua Gootam**

***Pleading for Restoration of First Century Christianity***

సంపుటి - 36 | అక్టోబరు- 2015 | సంచిక - 3


## యేసును సిలువ వేసిన దేమిటి?
## (What Crucified Christ?)

యేసుక్రీస్తు 33 1/2 సంవత్సరములు ఈ లోకములో జీవించెను. ఆయన జీవించినంత కాలము మనుష్యులకు మేలుచేసి సంచరించెను. ఆయన జీవితంలోని ఆఖరి 3 1/2 సంవత్సరములు బహిరంగముగా సువార్త ప్రకటించెను. ఆయన బోధించుచున్న రీతిని బట్టియు, చేయుచున్న సూచక క్రియలను బట్టియు వేలకొలది ప్రజలు ఆయనను వెంబడించు చుండిరి. అయితే యూదుల ప్రధాన యాజకులకును, అధికారులకును ఆయనపై గొప్ప ద్వేషముండెను. వారు యేసుపై ఏదైనను నేరము మోపి చంపవలెనని రోమా గవర్నరయిన పిలాతు నొద్దకు తీసికొని వచ్చిరి. పిలాతు ఆయనను విమర్శింపగా ఆయనలో నేరము ఒకటియైనను అతనికి కనుబడలేదు. అయినను యేసును శిక్షించి విడుదల చేయుదునని అతడు ప్రజలతో చెప్పగా వారు యేసును చంపివేసి నరహత్య విషయమై చెరసాలలో వేయబడిన బరబ్బ అనునతని విడుదల చేయమని కోరిరి.

పిలాతు యేసును విడుదల చేయగోరి వారితో తిరిగి మాటలాడినను వారు వీనిని సిలువ వేయుము,సిలువ వేయుము అని కేకలు వేసిరి. పిలాతు ఎన్ని చెప్పినను వారు వినక ఒకే పట్టున పెద్ద కేకలు వేసి, వీనిని సిలువ వేయుమని అడుగగా వారి కేకలే గెలిచెను. వారు కపాలమను స్థలము నందు యేసును సిలువ వేసిరి (లూకా 23:1-33).

యేసు నీకొరకు,నా కొరకు తన పరిశుద్ధ రక్తమును ఆ సిలువపై చిందించెను. నిజానికి మనందరి పాపము వలన ఆయన సిలువ వేయబడెను. అయితే ఆయనను సిలువపై క్రూరముగా హింసించిన కొన్ని సంగతులు కలవు. ఆనాడు యూదులు క్రీస్తును ఎట్లయితే సిలువ వేసిరో, ఈనాడు మనమును ఆయనను సిలువ వేయుచున్నామని వాక్యము చెప్పుచున్నది.

"ఒకసారి వెలిగింపబడి పరలోకసంబంధమైన వరమును రుచిచూచి పరిశుద్ధాత్మలో పాలివారై దేవుని దివ్య వాక్యమును రాబోవు యుగ సంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన తరువాత తప్పిపోయిన వారు తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువ వేయుచు బాహాటముగా ఆయనను అవమాన పరచుచున్నారు" (హెబ్రీ 6:4-6). గనుక దేవుని కుమారుడైన క్రీస్తును సిలువ వేసిన దేమిటో తెలుసు కొనుట మంచిది.

**అజ్ఞానమువలన** యూదులు యేసును సిలువకు అప్పగించిరి. "ఆయన లోకములో ఉండెను,లోకమాయన మూలముగా కలిగెను గాని లోకమాయనను తెలిసికొనలేదు. ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను. ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు" (యోహాను 1:10, 11). యేసును గూర్చి మనము అజ్ఞానులమై యున్నయెడల దేవుడిక సహించరు. "ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను. ఇప్పుడైతే అంతటను,అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నారు" (అపో.కా. 17:30). మనము సత్యమును తెలిసికొనవలెనని యేసు కోరుచున్నారు. "మీరు సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును"అని ఆయన బోధించెను(యోహా 8:32). మనము సత్యమును ప్రేమించి, విశ్వసించి, దానికి విధేయులు కావలెనని

5:39). లేఖనములు పరిశుద్ధాత్మావేశము వలన కలిగినవి గనుక అవి సర్వ సంపూర్ణ ములు(2తిమో 3:16,17).

సువార్త ప్రకటింపబడుటకు దేవుడు దేవుడు మానవులపై ఆధారపపడి యున్నడని లేఖనముల బోధించుచున్నవి. అపొ.పౌలు ఇట్లనుచున్నాడు. "అంధకార ములో నుండి వెలుగు ప్రకాశించునుగాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తు వెల్లడి పరచుటకు మా హృదయములలో ప్రకాశించెను. గనుక మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుట లేదు గాని, క్రీస్తు యేసుని గూర్చి అయన ప్రభువనియు, మమ్మును గూర్చి యేసు నిమిత్తము మీ పరిచారకులమనియు ప్రకటించు చున్నాము. అయనను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదై యుండు నట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు"(2 కొరింధి 4:5-7). మంటి ఘటముల వంటి మానవులను సువార్త ప్రచారము నిమిత్తము దేవుడు ఏర్పరచు కొనినట్లు ఇక్కడ అపొ.పౌలు చెప్పు చున్నాడు. అపొస్తలుల కార్యములు అను పుస్తకములో క్రైస్తవులుగా మార్పుచెందిన వారి సందర్భములనేకములు వ్రాయబడి యున్నవి. వాటిలో ఏ ఒక్క సందర్భులోను కూడ మానవులు లేకుండ సువార్త బోధింప బడలేదు. రక్షణపొందు విధానమును మానవులకు మానవులే బోధించిరి. ఎందు వలన? మానవులనుండి మానవులకు సువార్త బోధింపబడవలెనని ప్రభువు నిశ్చ యించినందువలన. అందుకే లేఖనముల ద్వారా గాక మరింకొక విధముగా ప్రభువు ఈ నాడు మానవులతో మాటలాడుట లేదని మనమెరుగుదుము.

లోకమంతటికి సువార్తను బోధించే బాధ్యతను మన ప్రభువు దేవదూతలకు ఇయ్యలేదుగాని మానవులకే ఇచ్చెను. "మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడునని" ఆయన తన శిష్యులకాజ్ఞాపించెను(మార్కు 16:15,16). అందుకే "ప్రభువు నామమును బట్టి ప్రార్ధన చేయువాడెవడో వాడు రక్షింపబడును. వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించు వాడు లేకకుండ వారెట్లు విందురు? ప్రక టించువారు పంపబడనియెడల ఎట్లు ప్రకటించుదురు? ఇందువిషయమై ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి అని వ్రాయబడి యున్నది" (రోమా 10:13-15). ప్రజలు విని

అందు వలన వారు అక్కడ నుండి లేచి అన్యజనుల యొద్దకు వెళ్ళిరి(అపో.కా 14:44-47). అసూయ వలన ఆ యూదులు సువార్త సత్యము ప్రకటింప బడకుండ అడ్డుకొనిరి.ఈనాడు కూడా క్రీస్తును గూర్చిన సువార్త ప్రకటింప బడుచుండగా అసూయతో ప్రవర్తించు వారనేకులున్నారు.క్రీస్తు సంఘమును గూర్చిన సత్యము వినబడకుండా చెవులు మూసికొనువారు లేకపోలేదు.అయితే అట్టివారు తమ చెడుతనమును విసర్జించి సత్యమునువిని దానికి విధేయత చూపవ లెనని ప్రభువు కోరుచున్నాడు.అసూయ అనునది గలతీ 5:20లో చెప్పబడిన ప్రకారము శరీర కార్యములలో ఒకటై యున్నది.అయితే అసూయ గలవారు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొనరని దైవవేదము బోధించుచున్నది.అసూయ కలిగినవారు అలనాటి యూదుల వలెనే క్రీస్తును మరల సిలువ వేయు వారగుదురు.

**అబద్ధ సాక్షుల వలన** యేసును యూదులు సిలువ వేసిరి."ప్రధాన యాజకులును,మహాసభ వారందరును, యేసును చంపవలెనని,ఆయనకు విరోధముగా అబద్ధ సాక్ష్యము వెదకుచుండిరి గాని అబద్ధ సాక్షులనేకులు వచ్చినను సాక్షమేమియు దొరుకలేదు, తుదకు ఇద్దరు సాక్షులు వచ్చి-వీడు దేవాలయమును పడగొట్టి మూడు దినము లలో దానిని కట్టగలనని చెప్పిరి"(మత్తయి 26:59,60).ఆనాడు అబద్ధ సాక్షుల వలన క్రీస్తు ఎట్లు హింసింపబడెనో,ఈనాడు అబద్ధ ప్రవక్తల వలన కూడ ఆయన హింసింపబడుచున్నారు.అందుకే"అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్త పడుడి.వారు గొర్రెల చర్మములు వేసికొని మీ యొద్దకు వత్తురుగాని లోపలవారు క్రూరమైన తోడేళ్లు"అని యేసు ముందుగనే మనలను హెచ్చరించెను(మత్తయి 7:15). అపో.పేతురు ఇట్లనుచున్నాడు."అటువలనే మీలోను అబద్ధ బోధకులుందురు.వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగ జేసికొనుచు,నాశనకర మగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధింతురు.మరియు అనేకులు వారిపోకిరి చేష్టలను అనుసరించి నడుతురు.వీరిని బట్టి సత్యమార్గము దూషింపబడును"(2 పేతురు 2:1,3)).

అబద్ధ ప్రవక్తలు,బోధకులు లోకములో పెక్కు సంఖ్యాకులుగా యున్నందున వారిని,వారి బోధలను దేవుని

గ్రంధమును బట్టి పరిశీలించు బాధ్యత మనదై యున్నది. "ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళి యున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు(లేక బోధలు)దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి"యని భక్తుడైన యోహాను హెచ్చరించుచున్నాడు (యోహాను 4:1).

మిత్రుడా, నీవు క్రీస్తు విషయమై అజ్ఞానమును గాని, ద్వేషమునుగాని, అనహాయమునుగాని కలిగియుండి అసత్యమును నమ్ముచు ప్రకటించుచున్న యెడల నీ ఆత్మను గూర్చి జాగ్రత్తపడుము. క్రీస్తుయేసు దేవుని కుమారుడని విశ్వసించుము, నీ పాపముల విషయమై మారుమనస్సు పొందుము. క్రీస్తు నామమును మనుష్యుల యెదుట ఒప్పుకొనుచూ క్రీస్తులోనికి ముంచడము పొందుము. అప్పుడు నీ పాపముల కొరకై సిలువ వేయబడిన క్రీస్తు నిన్ను రక్షించును.

**బల్యర్పణ పద్ధతి 13**

## అపరాధ పరిహారార్థ బలి
## (The Trespass offering)

అపరాధపరిహారార్థ బలి యనబడే అపరాధ యర్పణను గూర్చి ఈ పాఠములో తెలిసికొందము. దీనిని గూర్చి లేవీ 5:14-19;6:1-7;7:1-7 మరియు సంఖ్యా 5:8-9లలో చదువగలము. ఈ పాఠములో అపరాధయర్పణను దాని ప్రత్యేక సంస్కారమును అది కోరు ఖచ్చితమైన న్యాయమును గూర్చి తెలిసి కొందము. యిదంతయు ఖచ్చితమైన నైతిక న్యాయమును జరిగించుటకుపయుక్త మైనది. కంటికి కన్ను పంటికి పన్ను అను న్యాయమును ధర్మశాస్త్రము కోరుట జరిగినది. అయితే యేసుక్రీస్తు ఈ యపరాధ బలికి నెరవేర్పుగా ఎట్లయ్యారో కూడ తెలిసికొందము.

పదియాజ్ఞలలో ఆఖరి అయిదింటిలోను దేనినైనా ఒకడు ఉల్లంఘించినప్పుడు, అనగా సాంఘికంగా అపరాధియైనప్పుడు అపరాధయర్పణ ఆజ్ఞాపింపబడినది. పదియాజ్ఞలలో మొదటి అయిదింటిలోను దేనినైన ఒకడు ఉల్లంఘించినప్పుడు. అనగా దేవుని తత్వమునకు వ్యతిరేకియైనప్పుడు ఆయన పాలన వ్యతిరేకించబడును.

### ఆషమ్(Asham)

అపరాధయర్పణ ఆషమ్ అని

పిలువబడినది. అనగా అపరాధము లేక ఋణము అని యర్థము. ఏలయనగా నైతికంగా ఏ తప్పుచేసినా అది నైతిక బాధ్యత,నైతికఋణమగును. అతిక్రమించిన వారు దానిని సంపూర్తిగా సరిచేస్తేనేగాని, వారి తప్పు ఒప్పుగా పరిగణించబడదు.

ఒకడు తన పొరుగువానికి జరిగించిన అపరాధము వలన దేవునితోను, ఇశ్రాయేలుతోను అతని సహవాసము తెగిపోయెనని ఈ యర్పణ యొుక్క భావమైయున్నది. "ఒకడు యెహోవాకు విరోధముగా ద్రోహముచేసి పాపియైన యెడల, అనగా తనకు అప్పగింపబడిన దానిని గూర్చియేగాని తాకట్టు ఉంచిన దాని గూర్చియేగాని, దోచుకొనిన దానిని గూర్చియేగాని తన పొరుగువానితో బొంకిన యెడల నేమి, తన పొరుగువాని బలాత్కరించిన యెడలనేమి.. అతడు పాపము చేసి అపరాధియగును" (లేవీ 6:2-4). దీనిని బట్టి పొరుగువాని యెడల జరిగించిన యెడల తప్పిదమే మైనను అది దేవుని యెడల జరిగించిన తప్పిదమే యని అర్థము. అతిక్రమము జరిగినప్పుడు ఆవ్యక్తి దేవుని సహవాసము కోల్పోవును. ప్రత్యక్షగుడారము యొద్ద జరుగు ఆరాధన క్రియలలో దేనిలోను పాలుపొందలేడు. అతని ఆరాధన కూడ అంగీకరింపబడదు. అట్టివాడు దేవునితో సహవాసమును పునరుద్ధరించుకొనవలెను. ఈ అపరాధపరిహారార్థబలి ద్వారా అది సంభవించును. యిది అతి పరిశుద్ధమైన బలి.

వ్యక్తులకు మాత్రమే:

హెబ్రీయుడు మిగతా హెబ్రీయులతో సత్సంబంధము కలిగి యుంటేనే దేవునితో సహవాసము కలిగియుండగలడు. అపరాధ యర్పణను వ్యక్తులు మాత్రమే అర్పించుదురు. సమిష్టి అపరాధము అంటూ యేమి లేదు. ఈ యపరాధ అర్పణలో వివిధస్థాయిలలో యున్న బాధ్యత యేమి లేదు. యాజకుడేమి, రాజుయేమి, అధికారి యేమి లేక సామాన్యుడేమి న్యాయము అందరికీ సమానమే. వారర్పించవలసిన జంతువు కూడ అందరికీ ఒక్కటే-పొట్టేలు. ప్రతి అతిక్రమమునకు పొట్టేలు మాత్రమే అపరాధపరిహారార్థ బలిగా కోరబడినది. దీనినిబట్టి దొంగిలించుటకుగాని మరి యే యితర సాంఘిక అక్రమము జరిగించుటకు గాని బీదతనము ఒకసాకు కాదు. వేరొకవ్యక్తి యొుక్క హక్కులను గాని, ఆజ్ఞను గాని భంగవరచుట వలన అతిక్రమము జరుగును. అందువలన జనాంగమంతయు కూడ అపరాధము

జరిగించుటకు వీలుపడదు. జనాంగ మంతటికి అర్పింపబడే పాప పరిహారార్థ బలియున్నను,అపరాధపరిహారార్థ బలి ఎన్నడు అట్లు అర్పింపబడదు.

ధర్మశాస్త్రము ప్రకారము యితరుల హక్కులు,ఆస్థిగౌరవింపబడ వలెను. దేవుడు కూడ అందులో ఒకాయన గనుక ప్రతివాడు ఆయన చిత్తమును గౌరవించవలెను.

**దేవుని యొద్ద దొంగిలించుట:**

ఉదాహరణకు దేవునికి మాత్రమే చెందు పరిశుద్ధమైన వాటిని ఎవడైనా ఒకవేళ పొరబాటున తిని యుండవచ్చును లేదా త్రాగి యుండ వచ్చును(లేవీ 22:14-15). యెహోషువ 7:1లో దేవుని బంగారమును ఆకాను దొంగిలించాడు. 2దినవృ 28:22లో విగ్ర హారాధన దేవుని యెడల చేసిన అపరాధ క్రియ. ఆయనకు చెందవలసిన ఆరాధన విగ్రహమునకు తరలింపబడెను.

మాలాకీ 3:8లో మానవుడు దేవుని యొద్ద దొంగిలునా?యని ఇశ్రాయేలీయులను దేవుడు ప్రశ్నించారు. అవును అనునది దీనికి జవాబు. మలాకీ దినములలో ఇశ్రాయేలీయులు సరిగ్గా అట్లేచేయుచుండిరి. వారు పదియవ భాగమును ప్రతిష్టితార్పణలను ఇయ్యక దేవుని యొద్ద దొంగిలిరి. గ్రుడ్డిదానిని కుంటిదానిని తీసికొనివచ్చి బలిగా అర్పించుచుండిరి. “అట్టి వాటిని నీ అధికారికి నీవిచ్చిన యెడల అతడు నీకు దయచూపునా?నిన్ను అంగీకరించునా?” యని ఆయన అడుగుచున్నారు(మలాకీ 1:8).

**అతిక్రమముల కొన్ని ఉదాహరణలు:**

లేవీ 6:1నుండి చదివిన మరొక వ్యక్తి యొక్క హక్కులకు భంగము వాటిల్లుట వలన అతిక్రమము జరుగునని గ్రహించగలము. మొదటగా ఒకడు తనకు అప్పగింపబడిన దానిని గూర్చి మోసగించుట వలన ద్రోహము చేసిన వాడగును. ఒకని పశువును గాని,వస్తువును గాని,ఆస్థిని గాని ఒకడు మోసపూరితముగా స్వలాభము కొరకు వినియోగించిన యెడల అతడు అపరాధియగును.

ఒకడు తన పొరుగువాని ఆస్థిని దొంగిలుటవలన అపరాధము జరుగును. అవతలి వాని అనుమతి లేకుండా, దానికి తగిన మూల్యము చెల్లించకుండా వానిది ఏదయినను అక్రమముగా స్వాధీనము చేసికొనుటవలన అపరాధము కలగును. “తన పొరుగువాని సరిహద్దు

రాయిని తీసివేయువాడు శాపగ్రస్తుడని" ద్వితీ 27:17 చెప్పుచున్నది. ఇంకొక మాటలో సరిహద్దు రాళ్లను మోసపూరితముగా మార్చుట దొంగిలుటయే యగును.

చేసిన అప్పు తీర్చకుండుట నీ పొరుగువానియెడలచేసిన ద్రోహమగును. "భక్తిహీనులు అప్పుచేసి తీర్చకుందురు" అని కీర్తన 37:11 చెప్పుచున్నది.

ఒకని చేతరోజు అంతాపని చేయించుకొని అతనికి జీతమియ్యక వానిని బాధించిన యెడల అట్టివాడు మోసగించువాడు. ఒప్పందము ప్రకారము చలించనివాడు అపరాధి. "నీ పొరుగువానిని హింసింపకూడదు,వాని దోచుకొనకూడదు కూలీవాని కూలీ మరునాటి వరకు నీ యొద్ద ఉంచుకొనకూడదు. చెవిటివానితిట్టకూడదు గ్రుడ్డి వాని యెదుట అడ్డువేయకూడదు, నీదేవునికి భయపడవలెను నేను యెహోవాను"అని ఆయన సెలవిచ్చెను (లేవీ 19:13-18).

ఒకడు తనకు చెందనిది ఏదైనా దొరికిన యెడల,దానిని స్వాధీనము చేసికొని,దానిని గూర్చి అబద్ధమాడి, దుర్వినియోగపరచిన యెడల అతడు తన పొరుగువాని విషయంలో అపరాది యగును. అదితనది కానప్పుడు దానిని సొంతము కొరకు వాడు కొనుటకు ధర్మశాస్త్రము అతనికి సెలవిచ్చుట లేదు. "నీ సహోదరుని యెద్దు గాని గొర్రె గాని త్రోవతప్పిపోవుట చూచిన యెడల నీవు వాటిని చూడనట్లు కన్నులు మూసికొనక అగత్యముగా వాటిని నీ సహోదరుని యొద్దకు మళ్లింపవలెను. నీ సహోదరుడు నీదగ్గర లేక పోయినను నీవు అతని ఎరుగకపోయినను దానిని నీయింటికి తోలుకొని పోవలెను. నీ సహోదరుడు దాని వెదకుచువచ్చువరకు అది నీ యొద్ద ఉండవలెను. అప్పుడు అతనికి దాని మరల అప్పగింపవలెను"(ద్వితీ 22:1-4).

### పరిహారము-సంతృప్తి:

అపరాధయర్పణ యొక్కముఖ్య ఉద్దేశ్యము ఖచ్చితమైన న్యాయము. అపరాధ యర్పణకు ముందు సంతృప్తి కరమైన పరిహారము పునరుద్ధరణ కోరబడినది. అక్రమముగా స్వాధీనము చేసికొనిన ఆస్థిని తిరిగి యిచ్చివేయవలెను. అపరాధము చేసినవాడు తన అపరాధము వలన నష్టమును సరిగా నిచ్చుకొని దానిలో అయిదవవంతు దానితో కలిపి యెవనికి విరోధముగా ఆపాపము చేసెనో వానికి ఇచ్చుకొనవలెను అని సంఖ్యా 5:7 చెప్పుచున్నది.

అపరాధనష్టముకు అయిదవ వంతుకలిపి యిచ్చుట వలన సంతృప్తి కలుగును.అంటే 20 వ వంతు.పదియవ వంతుకు రెట్టింపు.యిది పునరుద్ధరణకు మూల్యము.గనుక సంతృప్తికరమైన పరిహారము జరుగవలెనంటే దొంగిలించ బడిన జంతువు లేక వస్తువు విలువకు అదనముగా ఇరవైశాతము చెల్లించవలెను.

ఒకనికి కలిగిన నష్టముకు 20 శాతము అదనముగా చెల్లించుట తగిన ప్రతిఫలమని ఎంచబడెను.అపరాధియైన వాడు పొరబాటు చేసినందున కలిగే లాభము యేమి వుండదని గ్రహించవలెను తదుపరి అతడు సొంతదారుని సంతృప్తి పరచవలెను.తెలిసి చేసినా తెలియక చేసినా చట్టములో మార్పు వుండదు.ఎపనినైనా మోసగించుట తప్పు. అందువలన పరిహారము ,పునరుద్ధరణ జరుగవలెను. అట్లు సొమ్ము,వస్తువు,ఆస్థి,జంతువు వగయిరా తిరిగి వాపసు చేయబడిన తరువాత అపరాధియైనవాడు తన పొరుగు వానితో సఖ్యముగానే యుండును గాని దేవునితో ఇంకా సఖ్యత చేయబడలేదు. అతడు అపరాధ బలి యర్పించవలెను. అప్పుడు మాత్రమే లేవీ 5:16; 16:7ను బట్టి అతడు క్షమాపణ నొందును.

**కంటికి కన్ను, పంటికి పన్ను:**

న్యాయము అందరికీ సమానమే యను చట్టముపై అపరాధబలి ఆధారపడి యున్నది.కంటికి కన్ను పంటికి పన్నుఅను తీవ్రమైన,కఠినమైన చట్టముకు అది మూలమైయున్నది."హాని కలిగిన యెడల నీవు ప్రాణమునకు ప్రాణము,కంటికి కన్ను,పంటికి పల్లు,చేతికి చేయి,కాలుకు కాలు,వాతకు వాత గాయమునకు గాయము,దెబ్బకు దెబ్బయు నియమింప వలెను"అని నిర్గమ 21:23-25లో చెప్పబడెను."విరగ గొట్టుటయే శిక్ష"యని లేవీ 24:20లో చెప్పబడెను.

ధన నష్టముగాని,ఆస్థినష్టము గాని జరుగకుండినను ఒకడు తన పొరుగు వాని విషయంలో అపరాధము జరి గించిన యెడల, అనగా దుర్భాషలాడిన, దూషించిన, అట్టివానికి శిక్షవిధింపవలెనని ద్వితీ 25:1-3లో చెప్పబడినది. న్యాయాధిపతులు అట్టి విషయములో విమర్శించి తగిన శిక్షవిధింతురు. ఇట్టివిషయాల్లో ధనం ఇమిడియుండలేదు గనుక భౌతికశిక్షయేమైన విధింపబడును.

**40 కొరడా దెబ్బలు వరకు పరిమితి:**

అపరాధియైన వాడు 40 కొరడా దెబ్బలు వరకు శిక్షభరించ వలసి

యుండును. ఈ దెబ్బలు న్యాయాధిపతి యెదుట కొట్టవలెను. అవి40కి మించి యుండరాదు. యూదులు సాధారణంగా 40కి మించకుండు నట్లు 39 దెబ్బలు యొద్దనే ఆగిపోయేవారు. ఒక్కోసారి అంత కంటే తక్కువ విధించబడును గాని దానికి ఎక్కువ ఎన్నడు కాదు.

అన్యాయపు సాక్షి

ప్రతివాడు తనపొరుగువాని మీద చేసిన ఆరోపణను నిరూపించ వలెనని ద్వితీ 19:15-19 చెప్పుచున్నది. "ఒకడు చేయు సమస్తపాపములో ఏ అపరాధమును గూర్చియే గాని ఒకసాక్షి యొక్కసాక్ష్యమును అంగీకరింపకూడదు. ఇద్దరుసాక్షుల మాటమీదనైనను ముగ్గురు సాక్షుల మాటమీదనైనను ప్రతి సంగతి స్థిరపడును. అన్యాయపుసాక్ష్యము ఒకని మీద చెప్పుటకు ఒకడు నిలువబడి నేరము మోపుటకై అబద్ధమాడిన యెడల ఆ వివాదముగల ఇద్దరు మనుష్యులు యెహోవాసన్నిధిని అనగా ఆ కాలములో యున్న యాజకుల యెదుటను, న్యాయాధి పతుల యెదుటను నిలువవలెను. ఆ న్యాయాధిపతులు బాగుగా విమర్శించిన తరువాత వాని సాక్ష్యము అబద్ధసాక్ష్యమై తన సహోదరుని మీదవాడు అబద్ధ సాక్ష్యము చెప్పిన సంగతి వెల్లడియైన యెడల వాడుతన సహోదరునికి చేయతలచి నట్లే వానికి చేయవలెను. అట్లు మీ మధ్యనుండి ఆ చెడుతనము పరిహరించుదురు".

అపరాధబలి యొక్క సంస్కారము:

అపరాధబలిలో మాత్రమే మొదటి దశలో గొర్రెపిల్ల అర్పింపబడుట కనబడదు. అపరాధ పరిహారార్థము బలి పశువు అర్పింపబడకముందు చట్టరీత్యా అన్ని ముందు సరిచేయబడవలెను. తదుపరి బలి అర్పించవచ్చును. ఏల యనగా ఒకడు తన సహోదరునితో సమా ధాన పడితేనే గాని దేవునితో సమాధాన పడలేడు.

మొదటిదశ: పునరుద్ధరణ, సంతృప్తి సంభవింప వలెను. న్యాయంము జరుగనంతవరకు పరిహారము జరుగనేరదు. సంఖ్యా 5:7 ప్రకారము అపరాధి సంపూర్తిగా తిరిగి చెల్లించవలెను. తదుపరి ఇరవైశాతము అపరాధ రుసుము కూడ చెల్లించవలెను. పాపపరిహారబలిలో వలెనే ఒకడు చేసిన ప్రత్యేక అపరాధమును ముందు ఒప్పుకొన వలెను. ఈ ఒప్పుకోలు బహిరంగముగా జరుగవలెను, బలివశువు మీద చేతులుంచుట ఈ విషయంలో జరుగదు.

మూడవదశలోబలిపశువును పాపపరిహార బలిలోవలనే వధింపవలెను. తద్వారా తన అపరాధము విషయంలో దేవుని న్యాయమునకు అతడు సంపూర్తిగ లోబడి యున్నానని అతడు ఒప్పుకొనును.

నాలుగవ దశలో యాజకుడు దహనబలిపీఠము ప్రక్కలలో రక్తమును చిలకరించును. రక్తము బలిపీఠము దిగువ భాగములలో చిలకరింపబడుట వలన పాపపరిహారార్థ విషయములో దీనిది ద్వితీయస్థానమని సూచింపబడుచున్నది. అయిదవ దశలో బలిపశువు యొక్క క్రొవ్వు అంతయు తీయబడి దహనబలిపీఠముపై దేవునికి హోమముగా దహింపబడును. అది దేవునికి ఇంపైన సువాసనగా యుండును. పరిహారము చెల్లింపబడెను. క్షమాపణ లభించెను, సహవాసము పునరుద్ధరింపబడెను, అనునది విదితమే. గనుక దహింపబడు క్రొవ్వును ఇంపైన సువాసనగా దేవుడు అంగీకరించి తన సంతోషాన్ని ప్రకటించును. తదుపరి ఆఖరి దశలో బలిపశువు యొక్క కళేబరముకు పాపపరిహార బలిలో వలనే అతిక్రమపరిహార విషయంలో కూడ జరిగించబడును. "పాపపరిహారార్థబలిని గూర్చి గాని అపరాధ పాపపరిహారార్థబలిని గూర్చి గాని విధి యొక్కటే. ఆ బలి ద్రవ్యము దాని వలన ప్రాయశ్చిత్తము చేయు యాజకుని దగును"అని లేవీ 7:7లో చెప్పబడి యున్నది. మరియు యాజకులు దానిని ప్రత్యక్షగుడారము యొక్క ఆవరణములో తినవలెను(లేవీ 7:6). ఇందులో దేవుడే తన యాజకులకు ఒక విందు ననుగ్రహించుచున్నట్లగుపడుచున్నది. లేవీ గోత్రపు యాజకులందరు ఈ విందులో పాల్గొనవచ్చును.

**యేసు,ఆయన విధించిన న్యాయశాసనము:**

అపరాధ పరిహార అర్పణనుండి మనము నేర్చుకొనదగు మంచి పాఠము మత్తయి 5:23-24లో మనకు కనబడును. "నీవు బలిపీఠము నొద్ద అర్పణము అర్పించుచుండగా నీ మీద నీసహోదరునికి విరోధమేమైనను కలదని అక్కడ నీకు జ్ఞాపకము వచ్చినయెడల అక్కడ బలిపీఠము యెదుటనే నీ యర్పణము విడిచి పెట్టి మొదట వెళ్లి నీ సహోదరునితో సమాధానపడుము. అటుతరువాత వచ్చినీ యర్పణము నర్పింపుము''. ఇంకొక మాటలో దేవునికి అంగీకారమగు యర్పణలు అర్పించకముందు, న్యాయము కోరువిధులను నెరవేర్చుట అత్యవసరము. యేసు ఇంకా ఇట్లు చెప్పారు. "నీ ప్రతివాది

తో నీవును త్రోవలో ఉండగానే త్వరగా వానితో సమాధానపడుము;లేని యెడల ఒకవేళ నీ ప్రతివాది నిన్ను బంట్రోతుకు అప్పగించును. అంతట నీవు చెరసాలలో వేయబడుదువు.కడపటి కాసు చెల్లించు వరకు అక్కడనుండి నీవు వెలుపలికి రానేరవు''(మత్తయి 5:25-26). అపరాధము జరిగించబడిన వాని కోరికలను మన్నించుట శ్రేష్టమని యేసు చెప్పుచున్నారు.

**యేసే మన అపరాధ బలి:**

మన యందరి అపరాధములను యేసే చెల్లించేసారు."అతడు తన్నుతానే అపరాధ పరాహారార్థబలి చేయగా అతని సంతానము చూచును.అతడు దీర్ఘాయుష్మంతుడగును.యెహోవా ఉద్దేశము అతని వలన సఫలమగును. అతడు తనకు కలిగిన వేదన చూచి తృప్తినొందును.నీతి మంతుడైన నా సేవకుడు జనుల దోషము లను భరించి తనకున్న అనుభవజ్ఞానము చేత అనేకులను నిర్దోషులుగా చేయును'' (యెషయా 53:10,11).

దేవుని చట్టము పరిహారాన్ని తృప్తిని కోరుచున్నట్లు తెలియజేయు అనేక లేఖన భాగములున్నవి. రోమా 3:21; హెబ్రీ 2:17;1యోహాను 2:2;4:10 మొదలగునవి. నిజమే యేసే మన పరిహారార్థబలి. ఆయన మన పాప అపరాధమును భరించియున్నారు. 2కొరి 5:19లో సిలువపై నున్న క్రీస్తులో దేవుడున్నట్లు మనము చదవగలము."అదేమనగా దేవుడు వారి అపరాధములను వారి మీద మోపక క్రీస్తునందు లోకమును తనతో సమాధాన పరచుకొనుచు,ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను"(2 కొరి 5:19). యేసుమన అపరాధములను భరించెను,మన రుణమును తీర్చెను,మన శిక్షను తానే కల్వరి సిలువలో భరించెను. ఆయనే మన అపరాధపరాహారార్థ బలి యాయెను.

**గమనిక :**

**సత్యవాక్కు సాలు చందా మీరు ఇంకను పంపని యెడల వెంటనే పంపించండి. మీ బంధు మిత్రులు ఈ పత్రిక చదివేలాగున ప్రోత్సహించండి.**

**- ఎడిటర్**

# బైబిల్ యొక్క సారాంశము

(Summary of the Bible)

Ronnie Gootam

బైబిల్ దేవుని యొక్క వాక్యమై వున్నది. పరిశుద్ధ గ్రంథమై వున్నది. మన తెలుగు భాషలో బైబిల్ సాధారణంగా పాత నిబంధనలో **787** పేజీలు, క్రొత్త నిబంధనలో **242** పేజీలు కలవు. అన్నియు దేవుని మాటలే, అన్నియును దేవుని వాక్యములే. దేవుని వాక్యము యొక్క సారాంశము ఏమిటి?

**1. మానవుడు దేవుని సృష్టి అయ్యి వున్నాడు:**

ఆది 1:1 లో చూసినట్లయితే "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని చెప్పబడి వున్నది. ఆలాగే, ఆది2:7లో "దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" అని మనకు కనబడతాయి. ఈ రెండు వచనాలలో దేవుడు మానవుని చేసిన పద్ధతి తెలియబడు తుంది. అటువలనే రెండో సంగతి బైబిలును పరిశీలించి తెలుసుకుందాము. అది ఏమిటి అనగా?

**2. మానవుడు చేసిన పాపము, దాని వలన వచ్చిన అనుగ్రహము, దేవుని ఉగ్రత, మానవుని శాపము.**

**ఎ) మానవుడు చేసిన పాపము:**

మనము ఆది 3:6 లో మానవుడు చేసిన పాపము మనకు తెలియ బడతాది. "స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమై నదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడుకూడ తినెను".

**బి) దేవుని అనుగ్రహము:**

మానవుడు చేసిన పాపమునకు దేవునికి ఆగ్రహము కలిగి, పాపమునకు కారణం అయిన సర్పమును సాతానును శపించిన్నట్టు మనము చూడవచ్చును. ఆది 3:14-15 వచనాలలో "అందుకు దేవుడైన యెహోవా సర్పముతో నీవు దీని చేసినందున పశువులన్నిటిలోను భూజంతువు లన్నిటిలోను నీవు శపించబడినదావై నీ కడుపుతో ప్రాకుచు నీవు బ్రతుకుదినములన్నియు మన్నుతిందువు మరియు నీకును స్త్రీకిని నీ సంతానముకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను". ఈ రెండు వచనాలను పరిశీలించినట్లయితే దేవుడు మానవుని ఎంతగా ప్రేమించెనో

తెలుస్తుంది.దేవుడు మానవుని శపించక ముందు రక్షకుని వాగ్దానము చేసి యున్నారు.

సి) దేవుని ఉగ్రత:

తదుపరి దేవుడు ఆదాము హవ్వల కిచ్చిన శాపము మనకు కనబడు తుంది.అది,ఆది 3:16-19"ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను;వేదనతో పిల్లలను కందువు;నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును;అతడు నిన్ను ఏలునని చెప్పెను.ఆయన ఆదాముతో నీవు నీభార్య మాట విని తినినవద్దని నేను నీ కాజ్ఞా పించిన వృక్షఫలములు తింటివి గనుక నీ నిమిత్తము నేల శపింపబడి యున్నది. ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినముల న్నియు దాని పంట తిందువు అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపిం చును.పొలములోని పంట తిందువు.నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను".

**3.మానవాళి కొరకు రక్షకుడు పుట్టెను,ఇహ లోకములో జీవించెను,మరణించెను,తిరిగి లేపబడెను.**

దేవుడు ఆదికాండములో చేసి నటువంటి వాగ్దానమును పాతనిబంధనలో ఎన్నో ప్రవచనాలు ఇచ్చియున్నాడు.ముఖ్య ముగా మనము బైబిల్ లోని వాక్యములను చదువుకుంటే,రక్షకుడు పుట్టబోతున్న ప్రదేశము గురించి చేసిన ప్రవచనము చదువుకోవచ్చును.మీకా 5:2 వచనములో ఇలా చెప్పుతున్నారు: దేవుడు,"బేత్లెహేము ఎఫ్రాతా,యూదావారి కుటుంబములలో నీవు స్వల్పగ్రామమైనను నా కొరకు ఇశ్రా యేలీయులను ఏలబోవువాడు నీలోనుండి వచ్చును;పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్ష మగుచుండెను".

అటులనే మనము బైబిల్ లో ఇంకా రక్షకుని గుర్తించడానికి చేసిన ప్రవచనములు చూసినప్పుడు దేవుడు ప్రవక్త యైన యెషయాకు తెలియజేసిన ప్రవచ నములలో కొన్ని తెలియబడతాయి యెషయా 35:4-8 లో "తత్తరిల్లు హృదయులతో ఇట్లనుడి, భయపడక ధైర్యముగా ఉండుడి, ప్రతిదండన చేయుటకై మీ దేవుడు వచ్చుచున్నాడు.ప్రతి దండనను దేవుడు చేయదగిన ప్రతీ కారమును ఆయన చేయును. ఆయన వచ్చి తానే మిమ్మును రక్షించును.గ్రుడ్డివారి కన్నులు తెరవబడును చెవిటివారి చెవులు విప్పబడును కుంటివాడు దుప్పివల గంతులు వేయును మూగవాని నాలుక

పొడును. అరణ్యములో నీళ్లు ఉబుకును అడవిలో కాలువలుపారును ఎండ మావులుమడుగులగును ఎండిన భూమిలో నీటిబుగ్గలు పుట్టును నక్కలు పండుకొనిన వాటి ఉనికిపట్టులో జమ్మును తుంగ గడ్డియు మేతయు పుట్టును.అక్కడ దారిగా నున్న రాజమార్గము ఏర్పడును అది పరిశుద్ధ మార్గ మనబడును అది అపవిత్రులు పోకూడని మార్గము.అది మార్గమున పోవువారికి ఏర్పరచబడును. మూఢులైనను దానిలో నడుచుచు త్రోవను తప్పక యుందురు".

ఎ) రక్షకుని జననం:

మత్తయి వ్రాసిన సువార్త లో దావీదు వంశావళిలో వున్న మరియకు యేసుక్రీస్తు జన్మించాడు అని తెలుస్తుంది. ఇంకా మనము మత్తయి 2:1 లో మనకు యేసుక్రీస్తు పుట్టిన ప్రదేశము బేత్లెహేము అని మనకు ఋజువు తెలుస్తుంది. ఆ వచనము మీకా 5:2 లో చెప్పబడిన ప్రవచనం యొక్క ప్రతిఫలం అని తెలుసు కొనవచ్చును.

బి) రక్షకుని జీవనం:

అలా జన్మించిన యేసు పెరిగి పెద్దవాడాయెను. లూకా 2:52 "యేసు జ్ఞానమందును,వయస్సునందును,దేవుని దయయందును మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను.యేసు ఎన్నో అద్భుతాలు చేసేను.యోహాను 21:25,"యేసు చేసిన కార్యములు అనేకములు కలవు.వాటిలో ప్రతిదానిని వివరించి వ్రాసిన యెడల అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైనను చాలదని నాకు తోచుచున్నది".అపొస్తులుడైన పేతురు అపొ.కా 2:23 లో చెప్పిన సంగతులు చూడవచ్చును."ఇశ్రాయేలీయువారలారా, ఈమాటలు వినుడి. దేవుడు నజరేయుడగు యేసుచేత అద్భుతములను మహత్కార్యములను సూచక క్రియలను మీ మధ్యను చేయించి,ఆయనను తనవలన మెప్పుపొందినవానిగా మీకు కనబరచెను. ఇది మీరే యెరుగుదురు".

సి) రక్షకుని మరణం:

అలా జన్మించిన యేసుక్రీస్తు సిలువ మరణము పొందెను.అది మనకు అపొ.కా 2:24 లో చూస్తే తెలుసుకొన వచ్చును."దేవుడు నిశ్చయించిన సంకల్ప మును ఆయన భవిష్యద్ జ్ఞానమును అను సరించి అప్పగింపబడిన యీయనను మీరు దుష్టులచేత సిలువ వేయించిచంపితిరి".

డి) రక్షకుని పునరుత్థానము:

అలా జీవించి,మరణించిన యేసు దైవ సంకల్పంచొప్పున తిరిగి లేపబడెను.అపొ.కా 2:25"మరణము

ఆయనను బంధించి యుంచుట అసాధ్యము గనుక దేవుడు మరణవేదనలు తొలగించి ఆయనను లేపెను".

**4.రక్షణ మార్గము,దేవుని సంఘము ఏర్పాటు:**

యెషయా 35:8 లో దేవుడు, ఇలా చెప్తుతున్నారు,"అక్కడ దారిగా నున్న రాజమార్గము ఏర్పడును.అది పరిశుద్ధ మార్గమనబడును.అది అపవిత్రులు పోకూడని మార్గము. అది మార్గమున పోవువారికి ఏర్పరచబడును,మూఢులైనను దానిలో నడుచుచు త్రోవను తప్పక యుందురు".ఈ వచనము బట్టి మనకు మానవుల రక్షణ కొరకు దేవుడు చేసిన నిత్య సంకల్పము తెలియబడుతుంది. దానిని బైబిల్ మాటలలో"పరిశుద్ధుల మార్గము"అనబడును.దానినే మనము రక్షణ మార్గము అని ప్రకటించుచూ వుంటాము. అది అయిదు సంగతులతో కూడినట్టిది.

**ఎ) సత్య సువార్త వినుట:**

రోమా 10:17 లో అపొస్తులుడైన పౌలు ఇలా చెప్పియున్నాడు, "కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తునుగూర్చిన మాటవలన కలుగును". ఇది మనుష్యుల రక్షణ మార్గములో మొదటి మెట్టు అయ్యి వున్నది.

**బి) వాక్యమును విశ్వసించుట:**

అలావినిన దేవుని మాటలను విశ్వసించుట వలన రక్షణ మార్గములో రెండోవ మెట్టు చేరుకోగలము. హెబ్రీ 11:6 లో ఇలా చెప్పబడెను."విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు,తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా".

**సి) మారుమనస్సు పొందుట:**

సత్యవాక్యమును విని దానిని విశ్వసించి మారుమనస్సు పొందవలెను. లూకా 13:3లో "మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును ఆలాగే నశింతురు"అని చెప్పబడివున్నది. ఇది మూడవ మెట్టు అయ్యివున్నది.

**డి) నోటితో ఒప్పుకొనుట:**

రోమా 10:10 వచనములో అపొస్తుడైన పౌలు రోమా సంఘస్థులకు రాస్తు ఈ విధముగా చెప్పియున్నాడు. "ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును,రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును". దీనిని బట్టి మనకు రక్షణ మార్గములోని

నాలుగోవ మెట్టు తెలియబడుతుంది.

**ఇ) బాప్తీస్మము పొందుట-క్రీస్తు సంఘములో చేరుట:**

మార్కు 16:16లో "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్షవిధింపబడును." ఈ వచనము నుంచి మనకు బాప్తిస్మము యొక్క ఆవశ్యకత తెలియబడతాది. అటులనే మనము అపొ.కా 2:37-38లో చూసినప్పుడు, "వారు ఈ మాటవిని హృదయములో నొచ్చుకొని సహోదరులారా,మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా పేతురు మీరు మారుమనస్సుపొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడును యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి"అని తెలియబడుతుంది. అలాగే అపొ.కా 2:47 వచనములో బాప్తిస్మము పొందిన వారిని సంఘముతో చేర్చుకొన్నట్టు మనము చూడవచ్చును. "ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువురక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో (సంఘముతో)చేర్చుచుండెను". ఆరోజే దేవుని సంఘము,క్రీస్తుసంఘము స్థాపించబడిన దినము. ఈ మెట్టు రక్షణమార్గములో అయిదవది.

**ఎఫ్) అంతము వరకు నమ్మకముగా ఉండుట:**

సత్యసువార్త విని,నమ్మి,మారు మనస్సు పొంది,నోటితో ఒప్పుకొని, బాప్తిస్మముపొంది,దేవుడు ఏర్పాటు చేసిన పరిశుద్ధుల మార్గములో అనగా దేవుని సంఘములో చేర్చబడినవారు,ఆయన శిష్యుల ద్వారా అపొస్తులుద్వారా ఇచ్చిన క్రొత్త నిబంధన ప్రకారము అంతము వరకు నడుచుకొనవలయును. ప్రకటన 2:10 లో మనకు యేసుక్రీస్తు చెప్పిన మాటలు చూడవచ్చును. మరణమువరకు నమ్మకముగా ఉండుట రక్షణమార్గములో ఆరవమెట్టు అయ్యున్నది.

**రక్షకుని రెండోవరాకడ,సృష్టి అంతము, ఆ తరువాత తీర్పుదినము:**

ఎ)రెండోవ రాకడ గురించి వాగ్దానము

అపొ 1:9-11వ వచనములలో లూకా వ్రాస్తూ ఈ వాక్యములు చెప్పెను. "ఈ మాటలు చెప్పి వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండగ ఒక మేఘము ఆయనను కొనిపోయెను. ఆయన వెళ్లు చుండగా వారు ఆకాశమువైపు తేరి చూచు చుండిరి. ఇదిగో తెల్లని వస్త్రములు ధరించు

కొనిన యిద్దరు మనుష్యులు వారియొద్ద నిలిచి గలిలయ మనుష్యులారా మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చు కొనబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు మీరు వెళ్లుట చూచితిరో... “ఈ వచనము బట్టి మనకి క్రీస్తు రెండో సారి ఈ లోకమునకు రానున్నాడని మనకు తెలియబడుతుంది.

**బి) సృష్టి యొక్క అంతము:**

అది 1:1 లో దేవుడు సృషించిన భూమి ఆకాశములు క్రీస్తు వచ్చిన దినమున అగ్నిలో కాలిపోయి అంతముఅగును. 2పేతురు 3:7వ వచనములో అపోస్తులుడైన పేతురు ఈ మాటలు చెప్పెను.“అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినమువరకు అగ్ని కొరకు నిలువచేయబడినవై,అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నవి.” అలాగే 11వ వచనములో ఇలా చెప్పి యున్నాడు, “ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును,పంచభూతములు మిక్కుటమైన వేంఢ్రముతో లయమైపోవును, భూమియు దానిమీద నున్న కృత్యములు కాలిపోవును ఇవన్నియు ఇట్లు లయమై పోవునవి గనుక,ఆకాశములు రవులుకొని లయమైపోవు నట్టియు,పంచభూతములు మహావేంఢ్రముతో కరిగిపోవు నట్టియు”

**సి) తీర్పు దినము:**

క్రీస్తు రెండవ రాకడతో సృష్టి అంతమై దేవుని తీర్పు మన మీద వచ్చును. ఆ దినము ఎప్పుడు వచ్చునో ఎవ్వరికి తెలియబడలేదు. 2 పేతురు 3:10వ వచనములో“అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును”. మన ఇళ్ళలో పడబోయే దొంగ రహస్యముగా ఎలా వచ్చునో అటులనే దేవుడైన క్రీస్తు వచ్చును. ఇదియే మన బైబిల్ యొక్క సారంశము. ఇందులో చెప్పినవి బాగుగా చదువుకొని మీరు సత్యమును గ్రహించుకొని దేవుని దీవెనలు పొందుడి.దేవుడు మిమ్మును దీవించును గాక.ఆమెన్.

– రోసి గూటం



# ఆత్మీయ బలాఢ్యులు

(Spiritual Giants)

ఆత్మీయంగా బలాఢ్యులైన కొందరిని మనందరం ఎరిగియే యున్నాము.వారు సాధారణంగా చాలా సంవత్సరముల మట్టుకు వారు ప్రభువు సేవ చేసి యుందురు.ప్రజాసేవ చేసి యుందురు మరియు సహోదరుల ప్రేమగాంచిన వారై యుందురు. బైబిలులో అనేకులైన ఆత్మీయ బలాఢ్యులను గూర్చి చెప్పబడినది. అట్టివారిలో మనం సాధారణంగా అపొస్తలులను గూర్చి తలంచు చుందుము.అయితే బైబిలులో కొంతమంది యున్నారు, వారిని దేవుడు తప్పక ఆత్మీయంగా బలాఢ్యులని చెప్పెను,గాని వారిని గూర్చి మనకు అంతగా తెలియదు,పెద్దగా చెప్పబడలేదు కూడ.అట్టివారిలో ఎపఫ్రోదితు ఒకడు.

ఎపఫ్రోదితు పేరు బైబిలులో రెండు సార్లు మాత్రవే చెప్పబడి యున్నది.ఫిలిప్పీ యులకు వ్రాయబడిన పత్రికలో అది వ్రాయబడి యున్నది. (ఫిలిప్పీ 2:25; 4:8). క్రైస్తవులలో అనేకులకు అతని గూర్చి యేమి తెలియదు.మనకు తెలిసినంత వరకు అతడు ప్రసంగాలు యేమి చేయలేదు. సంఘములను స్థాపించలేదు అయినను అతడు దేవునికి,పౌలుకు ఎంత గొప్ప సేవ చేసాడో! అతడు నా సహోదరుడు,జతపని వాడు,నా తోటి యోధుడు,మీ దూత నా అవుసరములకు ఉపచరించినవాడు అని పౌలు అతని గూర్చి వర్ణించాడు (ఫిలిప్పీ 2:25).పౌలు చెరసాలలో యున్నను అతడు అతనికి పరిచర్య చేసాడు. క్రైస్తవుడైనందుకు చెరసాలలో వేయబడిన వానికి పరిచర్య చేయుడమంటే ఆ రోజులలో అది ప్రాణాలకు తెగించిన పనియే.అంటే నేను కూడ క్రైస్తవుడనేయని ప్రకటించుట అన్నమాట. నిజానికి అతడు క్రీస్తు కొరకు తన ప్రాణాన్ని సయితము లెక్కచేయలేదు. ఏలయనగా చెరసాలలో యున్న పౌలుకు పరిచర్య చేయుచు అతడు తీవ్రమైన రోగముతో బాధపడెను.అతడు దాని వలన చనిపోవుటకు సిద్ధముగా యుండెను (ఫిలిపీ 2:27). అయితే అతడు తన్ను గూర్చిగాక అతని గూర్చి ఫిలిప్పీయులు వినియున్నందున బాధపడెను.తనను గూర్చి గాక క్రీస్తుకొరకు దేనికైనా చేయుటకు సిద్ధ పడిన వాడు ఎపఫ్రోదితు.నీవు ఎపఫ్రోదితు వలె

యున్నావా? నేటి సంఘమునకు అతని లాంటివారు కావలసియున్నది. అవసరమున్న పని చేయుటకు స్త్రీలు,పురుషులు సంఘమునకు కావలెను. వారు గొప్ప పనులు సాధించరు గాని వారు లేకుండా పౌలువలె గొప్ప పనులు సాధించుట అసాధ్యము. అనేక మంది నమ్మకమైన క్రైస్తవులు సహాయము చేయకపోతే ఒక మిషనరి పనిచేయలేడు. ప్రతి విజయవంతమైన బోధకుని వెనుక బలమైన క్రైస్తవ యోధులున్నారు. ఎపఫ్రొదితు అట్టివారిలో ఒకడు. బహుశా నీవుకూడ వారిలో ఒకడవేమో! తెరవెనుక నుండి పనిచేయు వారందరు అభినందనీయులు (ఫిలిప్పీ 2:29).

-జెర్రీ బేట్స్


**క్రీస్తు సంఘములు సమర్పించు**

**సత్యవాణి టి.వి. కార్యక్రమములను**

**ప్రతి ఆదివారము సాయంత్రం 6.00 గం॥లకు**

**శుభవార్త**

**ప్రతి బుధవారం సాయంత్రం 6.30 ని॥లకు**

**రక్షణ**

**ప్రతి గురువారం మధ్యాహ్నం 2.30 ని॥లకు**

**రక్షణ**

**ఛానల్‌లలో వీక్షించండి**

www.satyavanicoc.com

## సంక్షిప్త వార్తలు

2015 సెప్టెంబరు 13,14 తేదీలలో కృష్ణాజిల్లా పరిటాల గ్రామములో యున్న క్రీస్తుసంఘము తమ 29వ వార్షికోత్సవమును ఘనముగా నిర్వహించిరి. రెండు దినములలోను స్థానికసువార్తికులు మురుగుల రాజేంద్రకుమార్ గారు అధ్యక్షత వహించగా యం.రవికుమార్(గొల్లపూడి), పి.వి.అప్పారావు(నందిగామ), కోట రవీంద్రనాద్(నందిగామ), వి.వీరయ్య(గొట్టుముక్కల)గార్లు మొదటి దినమునను, యు.ఇశ్రాయేలు(ఇంకొల్లు), యం.ఆనందరావు(వినగడప), యు.అశోక్‌కుమార్ (రాచపూడి), యం.రాజు(కొత్తపేట),గార్లు రెండవదినమునను చక్కటి వాక్యపరిచర్య చేసిరి.రెండుదినములలోను స్థానిక క్రీస్తుసంఘము హాజరైన వారందరికీ రుచికరమైన అహారమునందించిరి.సోదరులు యం.రాజేంద్రకుమార్ గారు పరిటాల,వెల్లంకి, కంచికర్ల గ్రామములలో సత్యసువార్తచాటుచున్నారు.

2015 సెప్టెంబరు 15వతేదీ మంగళవారం ఐ.పోలవరం మండలం బానాపురం గ్రామములో జరిగినసువార్త సభలో జాషువాగూటం గారు వాక్యపరిచర్య చేసిరి.మురమళ్ల క్రీస్తుసంఘ సువార్తికులు బొడ్డుపాలుగారి అధ్వర్యములో కూటము ఘనముగా జరిగెను.బానాపురంలో సోదరులు ధనకొండ సామ్యూల్‌గారు సువార్త చాటుచున్నారు.కూటము అనంతరం స్థానికసంఘము నిర్మింప తలపెట్టిన క్రీస్తుసంఘ ఆలయమునకు సోదరులు జాషువాగూటం గారు ప్రార్ధనపూర్వకముగా పునాది రాయి వేసిరి. యానాం ప్రాంతములో సువార్త చాటుచున్న సోదరులు టి.పాల్‌రాజ్ గారు పాటలలోను, ప్రార్ధనలలోను, కార్యక్రమమంతటిలోను సహాయ సహకారములనందించిరి.

2015 సెప్టెంబరు 15వ తేదీ మంగళవారం రాత్రి ద్వారపూడి మండలం వేములపల్లిలో జరిగిన గొప్ప యౌవనస్థుల కూడికలో సోదరులు రిక్కీగూటం గారు గంభీరముగా వాక్యోపదేశము చేసిరి.హాజరైన ప్రతివారు వాక్యమును విని ఉత్తేజభరితులైరి.వేములపల్లిలో సోదరులు జి.తిమోతి పాల్ గారు సువార్త పరిచర్య చేయుచున్నారు.

## క్రీస్తు సంఘములు సమర్పించుచున్న సత్యవాణి టి.వి. కార్యక్రమములను దిగువ సమయాల్లో వీక్షించండి

ప్రతి ఆదివారము సాయంత్రం 6.౩0 గం॥లకు శుభవార్త
ప్రతి బుధవారం సాయంత్రం 6.30 ని॥లకు రక్షణ
ప్రతి గురువారం మధ్యాహ్నం 2.30 ని॥లకు రక్షణ
ప్రతి ఆదివారం ఉదయం7.30 గం॥లకు మన కాపరి
(గుంటూరు,తెనాలి ఏరియాలో)

ఈ కార్యక్రమములను తప్పక చూడండి!
మీ బంధుమిత్రులకు చూపించండి!!

RNI Regd. No. 69973/98
Postal Regd. No. AP/KD-02/2015-17

From :
SATYAVAKKU
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004.